# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ | శుక్రవారం, 29 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 264 | పేజీలు 06 | వెల : 6/-


## బిగిస్తున్న ఉచ్చు..



- ఫోన్‌ట్యాపింగ్ కేసులో మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, సీఐ గట్టుమల్లును
- అదుపులోకి తీసుకున్న స్పెషల్ టీమ్
- రాధాకిషన్‌రావు అరెస్ట్.. నేడు కోర్టులో హాజరు
- ప్రణీత్‌రావు డ్రైవర్‌నూ విచారిస్తున్న అధికారులు
- భుజంగరావు, తిరుపతన్నను ఐదు రోజుల కస్టడీకిచ్చిన కోర్టు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో నిందితులైన హైదరాబాద్ మాజీ టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావును గురువారం రాత్రి పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనను నేడు కోర్టులో హాజరు పర్చనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ మాజీ టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావు, రాచకొండ కమిషనరేట్ ఇన్‌స్పెక్టర్ గట్టుమల్లును ప్రత్యేక దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. ఈ కేసు వెలుగు చూడగానే.. మాజీ డీసీపీ రాధాకిషన్ రావు అమెరికాకు వెళ్లిపోయిన విషయం తెలిసిందే. అయితే, రాధాకిషన్‌రావు

మిగతా 6లో..

# కాంగ్రెస్ సొంత ఇల్లులాంటిది...



- 53 ఏళ్లు అందులో పనిచేశా: కేకే
- నేను ఆ పార్టీలోనే చనిపోవాలనుకుంటున్నా..
- త్వరలో కాంగ్రెస్ లో చేరనున్నట్లు వెల్లడించిన కె.కేశవరావు
- అంతకుముందు కేసీఆర్‌తో ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో భేటీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ నుంచి పలువురు కీలక నేతల నిష్క్రమణలు కొనసాగుతుండగా.. తాజాగా పార్టీ సెక్రెటరీ జనరల్, పార్లమెంటరీ పార్టీ నేత కె.కేశవ రావు (కేకే) కూడా అదే బాట పట్టారు. 'కాంగ్రెస్ పార్టీ నాకు సొంత ఇల్లు లాంటిది. నేను పుట్టింది, పెరిగింది కాంగ్రెస్‌లోనే. 53 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ లోనే పని చేశా. ఆ పార్టీలోనే చనిపోవాలనుకుంటున్నా. తీర్థయాత్రలకు వెళ్లిన వారు ఎప్పటికైనా ఇంటికే చేరతారు. 84 ఏళ్ల వయసులో నేను కూడా నా సొంత ఇల్లు కాంగ్రెస్‌లో చేరతా..' అని కేకే గురువా రం నాడిక్కడ మీడియాకు చెప్పారు. అంతకుముందు ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు తో కేకే ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీ అర్ధాంతరంగా ముగిసినట్లు సమాచారం కాగా..ఆ తర్వాత బంజారాహిల్స్ నివాసంలో ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు.

### తెలంగాణ కోసం బీఆర్ఎస్‌లో చేరా

'బీఆర్ఎస్‌లో నేను పని చేసింది పదేళ్లు మాత్రమే. తెలంగాణ కోసమే బీఆర్ఎస్‌లో చేరా. కానీ కాంగ్రెస్ పార్టీయే తెలంగాణ ఇచ్చింది. నేను మొదటి సారి కాంగ్రెస్ రెండో ప్రాధాన్యత ఓట్లతోనే రాజ్యస భకు ఎన్నికయ్యా. ప్రస్తుతం నేను బీఆర్ఎస్‌కు ఇంకా రిజైన్ చేయలేదు. నా కూతురు చేరిన రోజే నేను కాంగ్రెస్‌లో చేరబోవడం లేదు. ఏ రోజు చేరేదీ తేదీ ఖరారు అయిన తర్వాత చెబుతా..' అని కేకే చెప్పారు. నేను బీఆర్ఎస్‌లో ఉండి చేసేదేమీ లేదు 'కేసీఆర్ నాకు చాలా గౌరవం ఇచ్చారు. నాకు కూడా ఆయనపై గౌరవం ఉంది. బీఆర్ఎస్ నేతలు, కార్య కర్తలు బాగా సహకరించారు. కానీ సుదీర్ఘ కాలం కాంగ్రెస్‌లో పనిచేశా. పీసీసీ అధ్యక్ష పదవి మొదలు కొని రాజ్యసభ వరకు నాకు కాంగ్రెస్ ఎన్నో అవకా శాలు ఇచ్చింది. ప్రస్తుతం రాజకీయ చరమాంకంలో ఉన్న నేను బీఆర్ఎస్ పార్టీలో ఉండి కూడా చేసేదేమీ లేదు. కేసీఆర్‌కు కూడా ఇదే చెప్పా. బీఆర్ఎస్‌కు సంబంధించిన అంశాలపై కూడా ఆయనతో మాట్లాడా. కవిత అరెస్టుతో పాటు పార్టీ అంతర్గత అంశాలపైనా చర్చ జరిగింది. కవితను అక్రమంగా అరెస్టు చేశారు. బీఆర్ఎస్‌లోనే కొనసాగాలని అనుకుంటున్న నా కుమారుడు విప్లవ్ నిర్ణయం మంచిదే..' అని కేశవరావు అన్నారు.

### కేకే నివాసానికి ఇంద్రకరణ్‌రెడ్డి

కేసీఆర్‌తో భేటీ తర్వాత కేకే బంజారాహిల్స్ లోని తన నివాసానికి చేరుకున్నారు. ఆ తర్వాత మాజీ మంత్రి ఇంద్రక రణ్‌రెడ్డి, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్ రెడ్డి కేకేతో భేటీ అయ్యారు. ఇంద్రకరణ్‌రెడ్డి కూడా త్వరలో కాంగ్రెస్‌లో చేరడం దాదాపు ఖా యమైన నేపథ్యం లో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. కాగా ఇంద్రకరణ్‌రెడ్డి, అరవింద్‌రెడ్డితో పాటు కేకే కుమా ర్తె, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి ఈనెల 30న కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సమాచారం.

## 99.86 శాతం పోలింగ్



### ముగిసిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు

### ఓటు హక్కు వినియోగించుకున్న సీఎం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

స్థానిక ప్రజాప్రతినిధుల కోటాలో ఖాళీ ఏర్పడిన ఎమ్మెల్సీ స్థానానికి గురువారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8గం టల నుంచి సాయంకాలం 4గంటల దాకా జరిగిన పోలింగ్‌లో 99.86 శాతం స్థానిక ప్రజాప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 శాసనసభ నియోజక వర్గాల పరిధిలో ఎన్నికలు జరిగాయి. 10 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, ఎక్స్ అఫీషియో మెంబర్లు మొత్తం 1439 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1435 మంది ప్రజాప్ర తినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాలో ఇద్దరు మాత్రమే అనివార్య కారణాల వల్ల తమ ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు. మహబూబ్‌నగర్‌లో 245, వనపర్తిలో 218, గద్వాలలో 225, కొల్లాపూర్‌లో 67, అచ్చంపేటలో 79, కల్వకుర్తిలో 72, షాదనగర్ 171 మంది తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. నాగర్‌కర్నూల్‌లో 171 కి 170 మంది, నారాయణ పేటలో 205 మందికి 204 మంది ఓటు హక్కును వినియోగించు కున్నారు. 14 మంది ఎమ్మెల్యేలు, ఆరు మంది ఎమ్మెల్సీలు, ఇద్దరు ఎంపీలు ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో ఉన్నారు. కొల్లాపూర్ ఎమ్మెల్యే, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కూచుకున్న దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాజేష్ రెడ్డి, వీర్లపల్లి శంకర్ తదితరులు ఓటుహక్కును వినియోగించుకున్నారు.


### ఓటు హక్కు వినియోగించుకున్న సీఎం

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి తన ఓటు హక్కును.. కొడంగల్‌లోని

మిగతా 6లో..

# పోటీ నుంచి తప్పుకుంటున్నా

- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు కడియం కావ్య లేఖ



తేది : 28-03-2024



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వరంగల్‌లో బీఆర్ఎస్ గట్టి షాక్ తగిలింది. మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె, బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య పోటీ నుంచి తప్పుకున్నారు. ఈ మేరకు ఆమె పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు గురువారం రాత్రి లేఖ రాశారు. పార్టీపై వచ్చిన అవినీతి, భూ కబ్జాలు, ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల నేపథ్యంలో పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో నాయకుల మధ్య సమన్వయం లేకపోవడంతో పార్టీకి తీవ్ర నష్టం జరుగు తోందని, ఇలాంటి పరిస్థితుల్లోనే పోటీనుంచి విరమించుకుంటున్నానని తెలిపారు. కేసీ ఆర్, బీఆర్ఎస్ కార్యకర్తలు తనను మన్నించాలని విజ్ఞప్తి చేశారు.

### కాంగ్రెస్‌లోకి కడియం శ్రీహరి, కావ్య?

కడియం శ్రీహరి, కడియం కావ్యలు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఈ కారణంగానే కావ్య బీఆ ర్ఎస్ అభ్యర్థిగా తప్పుకున్నారని అంటు న్నారు. ఇందుకోసమే ఇప్పటివరకు కాంగ్రెస్ కూడా తన అభ్యర్థిని ప్రకటించ లేదని చెబుతున్నారు. బీఆర్ఎస్‌కు రాజీనామా చేయనున్న తండ్రీకూతుళ్లు ఈ నెల 30న ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా కడియం శ్రీహరి బరిలోకి దిగే అవకాశం ఉందని, కాని పక్షంలో కావ్య కాంగ్రెస్ తరపున పోటీ చేస్తారని అంటున్నారు. ఒకవేళ కడియం శ్రీహరిని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటిస్తే... ఆయన ఎంపీగా గెలి చిన అనంతరం కావ్యను స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ బరిలోకి దింపవచ్చనే ఊహాగానాలు సాగుతున్నాయి. ఈ హామీల మేరకే శ్రీహరి, కావ్యలు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పాలనే నిర్ణయం

మిగతా 6లో..

# కొడంగల్‌ను కోకాపేట చేస్తా



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నాకు అన్ని ఇచ్చిన కొడంగల్ నియోజకవర్గ రుణం తీర్చుకునే సమయం వచ్చిందని అభివృద్ధిలో కొడంగల్ ను రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దే సువర్ణ అవకాశం మనకు వచ్చిందని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తాను ప ని చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నా రు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భాగంగా తన ఓటు హక్కు వినియోగించుకునేందుకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్‌కు వచ్చారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూ త్‌లో ముఖ్యమంత్రి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం కొడంగల్‌లో ని ముఖ్యమంత్రి స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి మా ట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గ ప్రజలు త నకు అన్నీ ఇచ్చారన్నారు. నియోజకవర్గ ప్రజ ల ఆశీర్వాదంలో ప్రస్తుతం తాను రాష్ట్రంలో ఉ న్నతమైన ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నానన్నారు. కొడంగల్ నియోజకవర్గం ఏర్పాటైన నాటి నుండి నేటి వరకు ఒక్క సారి తప్ప కనీసం మంత్రి పదవి కూడ రాలేదన్నారు. కాని ప్రస్తుతం నియోజకవర్గానికి ముఖ్యమంత్రి పదవి వచ్చిందన్నారు. ఇంత వరకు అభివృద్ధికి నోచుకోని నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. అందుకు సంబం ధించి అధికారులకు అన్ని రకాలుగా అదేశాలు జారీ చేశామన్నారు. నియోజకవర్గంలో ఇంజనీరింగ్ కళాశాల, మెడికల్ కళాశాల, పారా మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, 200 పడకల సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి, గురుకుల పాఠశాలలతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి ఆయువు పట్టులాంటి నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించామ న్నారు. గతంలో ఉన్నత చదువులు చదివేందుకు నియోజకవర్గ వాసులు ఇతర ప్రాంతాలకు వెళ్ళేవారన్న ముఖ్యమంత్రి ప్రస్తుతం మనం నిర్వహించబోయే అభివృ ద్ధి పనుల కారణంగా ఇతర ప్రాంతాలు, పక్క రాష్ట్రాల వారు సైతం కొడంగల్‌కు వచ్చేలా నియోజకవర్గ అభివృద్ధి కొనసాగిద్దామన్నారు. నియోజకవర్గంలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులతో ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొల్పాలనుకున్న కంపెనీలన్నీ కొండగల్‌కు తరలి రావాలన్నారు. ప్రస్తుతం కోకాపేటలో ఉన్న ఎకరం రూ.100 కోట్లు కొడంగల్‌లో సైతం పలికే విధంగా నియోజకవర్గ అభివృద్ధికి కొనసాగుతుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తాను ఎక్కడ ఉ న్నా తన దృష్టి కొడంగల్‌పై ఉంటుందన్నారు. కొడంగల్ ప్రాంతంలో భారీ ఎత్తున సున్నపు నిక్షేపాలు ఉన్నా గత పాలకుల నిర్లక్షంతో నియోజకవర్గంలో కంపెనీలు రాలేదన్నారు. త్వరలోనే కొడంగల్‌కు సిమెంట్ కంపెనీలు, పార్మా కంపెనీలు తరలి వస్తాయన్నారు. అందుకుగాను ఇక్కడి ప్రజలు కంపెనీలకు భూములు ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. కంపెనీల ఏర్పాటుతో నియోజకవర్గంలో యువతకు

మిగతా 6లో..

TIMES OF VARTHA (29-03-24)fF_times of varha main (13-2).qxd 3/29/2024 7:27 AM Page 2



## ఉత్తనూర్‌లో సొసైటీ మహాజన సభ



### రైతుల సహకారంతోనే సంఘం అభివృద్ధి

### చైర్మన్ కాట్మండి ప్రభాకర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

రైతుల సహకారంతోనే ఉత్తునూరు సొసైటీ దినదినాభివృద్ధి సాధించిందని చైర్మన్ ఖాట్మండీ ప్రభాకర్ రావు అన్నారు. గురువారం విండో మహాజనసభ రైతు వేదికలో నిర్వహించారు. కార్యదర్శి నయీమ్ ఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులకు రుణాలు ఇవ్వడానికి సంఘం సిద్ధంగా ఉందన్నారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఎల్ టి లోన్లను తక్షణమే చెల్లించాలని సూచించారు. రెండు వారాలలో డ్రోన్ రైతులకు అందుబాటులోకి వస్తుందని తక్కువ ఖర్చుతో పిచికారి చేసుకోవచ్చని తెలిపారు. రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ మానిటరింగ్ ఆఫీసర్ జె. నగేష్, సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ పంచదశ వార్షిక బ్రహ్మోత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతం కొండపైన నిర్మించిన శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ పంచదశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మార్చి 26 బుధవారం నాడు ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు మార్చి 29 శుక్రవారం వరకు మూడు రోజుల పాటు కొనసాగుతాయని ఆలయ ధర్మకర్త బి. నర్సింగ్ రావు, అధ్యక్షుడు అల్లికృష్ణలు తెలిపారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి దివ్య మంగళ శాసనములతో శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవానాత రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యేక పర్యవేక్షణలో కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వారు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, విశిష్ట అతిథిగా మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, గౌరవ అతిథిగా బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్లు విచ్చేసి మార్గదర్శకం చేయనున్నారని వారు తెలిపారు. మొదటి రోజు అన్న ప్రసాదం సమర్పకులు నాగులగామ సురేఖ- శ్రీనివాస్ శ్రీనివాస గార్డెన్స్ యజమాని బాన్సువాడ. రెండవ రోజు లోకయ్య గారి రజిత- నందకుమార్ రామకృష్ణ ఇంజనీరింగ్ యజమాని బాన్సువాడ. మూడవరోజు గంగ లక్ష్మి -లక్ష్మీనారాయణ అరుణ్ సెట్ బాన్సువాడ వారి ఆర్థిక సౌజన్యంతో భక్తులకు అన్నప్రసాదం అందించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త స్పెషల్ క్లాస్ వన్ కాంట్రాక్టర్ బి. నర్సింగ్ రావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు అల్లి కృష్ణ, ఆలయ పూజారి డి. ప్రశాంత్ పంతుల తో పాటు వెంకటేశ్వర స్వామి భక్తులు అమ్మ స్వాములు అయ్యస్వాములు, హిందూ బంధువులు భారీ సంఖ్యలో హాజరై తీర్థ,ప్రసాద, నైవేద్యాలతో పాటు భిక్షను స్వీకరించి శ్రీ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రులు అయ్యారు.

## శ్రీపెద్దమ్మతల్లి టెంపుల్‌కు 5.5కిలోల లోహ గంట బహుకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




మహబూబాబాద్‌లోని గోపాలపురంలో ఉన్న శ్రీ పెద్దమ్మతల్లి-రేణుక ఎల్లమ్మతల్లి దేవాలయానికి మేక రోహిణి-నరేందర్ రూ.9,600 విలువైన 5.5కిలోల లోహ గంటను బహుకరించారు. ఈ సందర్భంగా మేక రోహిణి--నరేందర్ దంపతులు శ్రీ పెద్దమ్మతల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం రోహిణి-నరేందర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయ ట్రస్ట్ ఛైర్మన్ గుండెల రాజు, కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్, కోశాధికారి భూముల వెంకన్న, డైరెక్టర్లు భూముల శ్రీరాములు, తోట యాదగిరి, పులుగుజ్జ ఐలయ్య, అలువాల వెంకన్న, వెములకొండ ఐలయ్య, కట్ల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డికి టికెట్ ఇవ్వడం శుభ పరిణామం

### ఎమ్మెల్యే మందుల సామేలు హర్షం

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి నియోజకవర్గం చామల కిరణ్ కుమార్ రెడ్డికి భువనగిరి టికెట్ కేటాయించడం పట్ల హర్షం. వ్యక్తం చేశారు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ లో గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20సంవత్సరాలుగా పార్టీ కి సేవ చేసిన చామల కిరణ్ కుమార్ రెడ్డికి భువనగిరి పార్లమెంట్ టికెట్ ఇచ్చిన పెద్దలందరికి ధన్యవాదాలు తెలియజేశారు. చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారి మెజారిటీ తో గెలిపించుకోవాలి అని కార్యకర్తలకు సూచించారు.

## కళ్యాణం... కమనీయం- మాంగళ్యం.. మహనీయం

### ఘనంగా మాజీ ఉపసర్పంచ్ చెల్లెలు పెళ్లి

### ముఖ్యఅతిథిగా విచ్చేసిన జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట, మెదక్



మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో గల శ్రీ పెద్దమ్మ కళ్యాణ మండపంలో తుమ్మల భూమవ్వ కీర్తిశేషులు, మల్లయ్య గారి కుమార్తె శ్రీహర్షిని( సుమలత) శ్రీమతి శ్రీ నేరోళ్ల పుష్ప - మల్లేష్ ముదిరాజ్ కుమారుడు శ్రీకాంత్‌తో వివాహ వేడుక అంగరంగ వైభవంగా కన్నుల విందుగా జరిగింది. ఈ నూతన వధూవరులను దీవించడానికి ముఖ్య అతిథిగా నిజాంపేట మండల జెడ్పిటిసి పంజా కుమార్, చల్మెడ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి రామయంపేట బిజెపి పార్టీ సీనియర్ నాయకులు శంకర్ గౌడ్ చల్మెడ గ్రామ వార్డు మెంబర్ లూ వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. గ్రామానికి చెందిన వివిధ సంఘం నాయకులు మరియునంద్యాల భాస్కర్ రెడ్డి, కొనింటి భాస్కర్ రెడ్డి, కృష్ణ గౌడ్, బొమ్మను స్వామి, ఎలక్ట్రానిక్ డిపార్ట్మెంట్ బాలయ్య, తుమ్మల సురేష్,కిష్టా గౌడ్, బాజా రమేష్, బైండ్ల లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జడ్పిటిసి పంజ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ నూతన యువ జంట నిండు నూరేళ్లు కలిసికట్టుగా ఉండి జీవించాలని దీవించారు. బంధుమిత్రుల అభినందనలతో ఈ పెండ్లి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్ మాట్లాడుతూ తమ చెల్లెలి పెళ్లికి వచ్చి దీవించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి మండల పదాధికారులు ముఖ్య నాయకుల సమావేశం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న దోనూరు వీరారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం




మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్,అధ్యక్షతన మండల పదాధికారులు, ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ దోనూరు వీరారెడ్డి పాల్గొని రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్,ను అత్యధిక మెజారిటీతో గెలిపించడం కోసం కార్యకర్తలందరూ ప్రతి గ్రామంలో కృషి చేయాలని కోరుతూ నరేంద్ర మోదీ చేపట్టబోయే ప్రభుత్వంలో భువనగిరి ప్రజల ప్రతినిధిగా బూర నర్సయ్య గౌడ్,కూడా ఉండే విదంగా ప్రజలు ఆశీర్వాదించాలని కోరారు. ఈ ఎన్నికల్లో గెలిచే బీజేపీ అభ్యర్థి ఒకప్పుడు సింగ భూపాలుడు పరిపాలించిన రాచకొండ పట్టణాన్ని కేంద్ర ప్రభుత్వం ద్వారా పర్యాటక కేంద్రంగా చేస్తూ పురాతనమైన దేవాలయాలను,కట్టడాలకు పూర్వ వైభవం తీసుకొచ్చే విదంగా తెలంగాణా రాష్టానికే మణిహారంగా తీర్చిదిద్దుతామని బూర నర్సయ్య గౌడ్ అన్నారు. కాబట్టి ఇతర ప్రధాన పార్టీల అభ్యర్థులకన్నా అన్ని విధాలుగా సమర్థుడైన బడుగు బలహీన వర్గాల నాయకుడైన బూర నర్సయ్య గౌడ్,ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చునబోయిన దేవేందర్ యాదవ్,రాష్ట ఓబీసీ మోర్చా కార్యదర్శి జక్కలి రాజుయాదవ్,జిల్లా నాయకులు సూరపెల్లి శివాజీ,భాస్కర నర్సింహా, వంగరి రఘు,దాసోజు వెంకటాచారి,బండమీది కిరణ్, కొర్ర శంకర్ చౌహన్,నందగిరి జగత్,కుకుడాలా మహేందర్ రెడ్డి, జక్కర్తి బిక్షం,గొల్లూరి యాదగిరి సాగర్, సంపతి సుధాకర్ రెడ్డి,బూస శ్రీను, జక్కర్తి నర్సింహా,చిలుకూరి శ్రీను,సూరపల్లి జవహర్ రాపర్తి ప్రదీప్ గౌడ్,వీరమళ్ళ జంగయ్య గౌడ్,అచ్చిని ప్రవీణ్ తదితరులు,పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే

### బూర నర్సయ్య గౌడ్. సంకినేని వెంకటేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో నూతన వధూవరులను బొంకూరి మధు-సంధ్యారాణి దంపతులను వైవాహిక జీవితంలో ముందుకు సాగాలని అదేవిధంగా ఆ దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ సంకినేని స్వరూప రవీందర్ రావు,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా,జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, ఉప్పుల లింగయ్య,కత్తుల నరేష్,నవీన్,రాంబాబు, బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## మడూరులో ప్రజలకు ఉచిత వైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - చిన్న శంకరంపేట, మెదక్



మెదక్ జిల్లా చిన్న శంకరాపేట మండలం మడూర్ గ్రామంలో ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శంకరంపేట ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రజలు ఎక్కువగా వృద్ధులు ఒంటి నొప్పులు, జ్వరంతో బాధపడుతూ ఉండటంతో విషయం తెలుసు కున్న మండల వైద్యాధికారి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిఉచితంగానే మందులు పంపిణీ చేసినట్టుగా మండల వైద్యాధికారి సాయి సింధు తెలిపారు.

## సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా నూకల సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా నూకల సుదర్శన్ రెడ్డి ఎన్నిక అయ్యారు. గురువారం సూర్యాపేట బార్ అసోసియేషన్ ఎన్నికలు హొరా హొ రిగా జరిగాయి. ఇద్దరి మధ్య హొరహొరి గా జరిగిన పోటీ లో న్యాయవాది జటంగి వెంకటేశ్వర్లుపై 24 ఓట్ల అధిక్యం పై నూకల సుదర్శన్ రెడ్డిగెలుపొందరు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎం ఎస్ వరప్రసాద్ కు 120 ఓట్లు రాగ సమీప అభ్యర్థి మురళి కి 51 ఓట్లు రాగ 69 మెజారిటీ తో వరప్రసాద్ గెలిచారు. ప్రధాన కార్యదర్శి గా డి.మల్లయ్య గెలుపొందారు. సంయుక్త కార్యదర్శి గా పి. వాణి (ఏకగ్రీవం )కోశాధికారి గా డి. వీరేష్ కుమార్ (ఏకగ్రీవం)గ్రంధాలయ కార్యదర్శి గా మొహమ్మద్ అబద్దుల్ లతీఫ్,( ఏకగ్రీవంగా) క్రీడలు, సంస్కృతిక కార్యదర్శిగా జె. చంద్రమౌళి కార్యవర్గ సభ్యులు గా చంద్రమౌళి, సుంకర రవి, డి. వెంకట్ రెడ్డి,కె. వెంకటేశ్వర్లు తదితరులు ఎన్నికయ్యారు. సూర్యాపేట బార్ సోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నూకల సుదర్శన్ రెడ్డిని మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొప్పుల వేనారెడ్డి, పోలబోయిన నరసయ్య యాదవ్, ఇతర న్యాయవాదులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో విజయ్, సాయి నేత, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల అధికారిగా జి. శ్రీనివాస్ వ్యవహరించారు.

## ఎస్సీలపై దాడి చేస్తే ప్రతిదాడి తప్పదు ఖండించిన ఎమ్మార్పీఎస్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట మెదక్




మెదక్ జిల్లా నిజాంపేట మండలంలో మాజీ ఉప సర్పంచ్ కొమ్మాట బాబుపై దాడి చేయడాని ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు కొమ్మట బాబును కులం పేరుతో దూషించి దాడికి పాల్పడ్డ నలుగురు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు పేర్కొన్నారు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఇంకా కుల వ్యవస్థ వివక్ష కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు మాట్లాడుతూ స్థానికంగా ఉన్న పోలీసులు వెంటనే కేసు నమోదు చేసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఎస్సీలపై ఇదే రకంగా దాడులు జరిగితే మేము కూడా ప్రతి దాడులకు దిగుతామని హెచ్చరించారు

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్



మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నీలం మదు ను ప్రకటించారు ఈ సందర్భంగా నీలం మధు గురువారం హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అండదండలు తనకు ఉన్నాయని తాను తప్పకుండా మెదక్ పార్లమెంట్ స్థానాన్ని గెలిచి తీరుతానని నీలం మధు అన్నారు .అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

TIMES OF VARTHA (29-03-24)fF_times of varha main (13-2).qxd 3/29/2024 7:27 AM Page 3



# ఆటోనగర్‌లో నేడే గ్రేట్ బాంబే సర్కస్ ప్రారంభోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గ్రేట్ బాంబే సర్కస్ ఇప్పుడు హైదరాబాదులో తమ విన్యాసాలతో ప్రేక్షకులను కనువిందు చేయనుంది. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఆటోనగర్ పాత ఇసుక లారీల అడ్డా ప్రక్కన విజయవాడ జాతీయ రహదారికి ఆనుకొని జింకల పార్కు ఎదురుగా ఉన్న స్థలంలో గ్రేట్ బాంబే సర్కస్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన సర్కస్ నేడు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించేస్తారని నిర్వాహకులు తెలిపారు.ప్రతిరోజు గ్రేట్ బాంబే సర్కస్ మధ్యాహ్నం ఒంటిగంటకు సాయంత్రం నాలుగు గంటలకు, ఏడు గంటలకు ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రేట్ బాంబే సర్కస్ ఎండి కేఎం సంజీవ్, పిఆర్వో సంపత్ తో కలసి మాట్లాడుతూ సర్కస్ అమితంగా ఇష్టపడే ప్రేక్షకులు కోసం గ్రేట్ బాంబే సర్కస్ నిర్వాహకులు ఎన్నో ఆకర్షణీయమైన విన్యాసాలను ప్రదర్శించే ఏర్పాటు చేశారన్నారు. సుమారు 1500 మంది ప్రేక్షకులు ఒకేసారి సర్కస్ విన్యాసాలను వీక్షించే ఏర్పాటను చేయడం జరిగిందన్నారు. ప్రముఖ రాజకీయ నాయకులు సినీ నటులు



ప్రఖ్యాత గ్రేట్ బాంబే సర్కస్ విన్యాసాలను వీక్షించి అభినంది ంచడం జరిగిందన్నారు. స్థల యాజమాన్యులు ఉమేష్ కుమార్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ లకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రేట్ బాంబే సర్కస్ కు సంబంధించిన పూర్తి వివరాల కోసం 9246548128 ఫోన్ నెంబర్ లలో సంప్రదించవచ్చునని నిర్వాహకులు తెలియజేశారు.

# రాబోయేది మోదీ సర్కారే

టైమ్స్ ఆఫ్ వార్త – నర్సాపూర్ మెదక్



ఈసారి జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాధవ నేని రఘునందన్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని నర్సాపూర్ బిజెపి నాయకులు మురళి యాదవ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో అధిక మెజారిటీతో మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని అవుతారని తెలిపారు. 75 సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి ప్రధానమంత్రి తొమ్మిది సంవత్సరాల్లో చేసి చూపించారని 500 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రామ మందిరాన్ని నిర్మించిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందని దేశ ప్రజలందరూ నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు ఉంటారని తెలిపారు

# ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుపై బిఆర్ఎస్ నాయకుల అనుచిత వాక్యాలపై ఉద్రిక్తత

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్



మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలో అర్ధరాత్రి ఉద్రిక్తత చోటు చేసుకుంది ఇటీవల కాలంలో టిఆర్ఎస్‌లో చేరిన ఆంజనేయులు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంత రావు పట్ల చేసిన అనుచిత వాక్యాలను వెంటనే వెనుకకు తీసుకొని క్షమాపణ చెప్పాలని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున అంజనేయులు ఇంటి వద్దకు వెళ్లారు దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకోవడంతో పోలీసులు చొరవ తీసుకొని కాంగ్రెస్ నాయకులను అక్కడి నుంచి పంపించి వేశారు.

# మెదక్ జిల్లాలో వేడెక్కుతున్న రాజకీయం

**బిజెపి,కాంగ్రెస్,బి ఆర్ ఎస్, అభ్యర్థుల ఖరారు**



టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్

మెదక్ పార్లమెంట్ స్థానానికి ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థులను ఖరారు చేశాయి బిజెపి పార్టీ నుంచి మాధవనేని రఘునందన్ రావు , కాంగ్రెస్ పార్టీ నుంచి నీలం మధు, బిఆర్ఎస్ పార్టీ నుంచి వెంకటరామిరెడ్డి, ప్రకటించారు. ప్రధాన పార్టీల అభ్యర్థుల ప్రకటన ఖరారు కావడంతో మూడు పార్టీలు ఓర ఓరిగా పోరాడుతూ ప్రజల్లో సభలు సమావేశాలతో దూసుకుపోతున్నారు

# చిరుతదాడి తో మృతిచెందిన లేగ దూడ



టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్

మెదక్ జిల్లా రామయంపేట మండలం పార్వతాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ముసుగుతాండ శివారులో లేగ దూడను గుర్తుతెలియని అడవి జంతువు చంపేసింది ఈ సంఘటనలో అదే తాండకు చెందిన గుగులోత్ భీమ్లాకు చెందిన లేగ దూడ మరణించింది అయితే స్థానికుల సమాచారం మేరకు ఈ ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తుందని చిరుత దాడి తోటే దూడ మృతి చెందిందని తాండవాసు లూ తెలిపారు ఈ జరిగిన సంఘటనను స్థానిక ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేశారు.

# మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కె.సుభాష్ చంద్ర గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్

మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడి గా బాలయ్య పై ఒక్క ఓటుతో కే.సుభాష్ చంద్ర గౌడ్ విజయం సాధించారు ప్రధాన కార్య దర్శిగా శ్రీపతిరావు ప్రత్యర్థి సురేష్ కుమార్ పై గెలుపొందారు. మూడు గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరిగింది. అడ్వకేట్ లందరూ తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఎన్నికల నిర్వహణ అధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈ పోలింగ్ జరిగింది.



# ఆయన కొత్త ప్రభాకర్ రెడ్డా.. కొజ్జా ప్రభాకర్ రెడ్డా?

**మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు**



టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్

లోక్ సభ ఎన్నికల వేళ.. ప్రధాన పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుంది. ముఖ్యంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో రాజకీయం వేడెక్కింది. మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. వాడు కొత్త ప్రభాకర్ రెడ్డా.. కొజ్జా ప్రభాకర్ రెడ్డినా..? అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పీ.వెంకట్రామిరెడ్డికి రూ.100 కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు రఘునందన్ రావు. ఎంపీగా గెలిచాక రూ.100 కోట్ల నిధులతో పీవీఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తానని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి పేర్కొన్న విషయం తెలిసిందే. మరోవైపు బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు అంటే ఎలక్షన్లు, కలెక్షన్లు అంటూ బీఆర్ఎస్ నేతలు సైటైర్లు వేశారు. దుబ్బాకలో ప్రజలు తిరస్కరించిన ఆయననే బీజేపీ మెదక్ లోకసభ అభ్యర్థిగా బరిలోకి దించిందని కారు పార్టీ నేతలు విమర్శలు గుప్పించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ తీరును కూడా ఎండగట్టారు. నచ్చినోళ్లు జేబులో ఉండాలి నచ్చినోళ్లు జైలులో ఉండాలి అన్నట్లుగా బీజేపీ సర్కారు వ్యవహరిస్తోందని విమర్శించారు.

# తూప్రాన్ బస్టాండ్‌లో బంగారం చోరి చేసిన విషయంలో ఐదుగురు అరెస్ట్





టైమ్స్ ఆఫ్ వార్త – తూప్రాన్ మెదక్

మెదక్ జిల్లా తూప్రాన్ మండలం తుఫాన్ ఆర్టీసీ బస్టాండ్ లో గత నెల 27 తారీఖున ఉప్పల శ్వేత బ్యాగు నుంచి 12.5 తులాల బంగారు నగలు చోరీ చేసిన ఐదుగురిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ బాలస్వామి తెలిపారు. గురువారం కేసు వివరాలు వెల్లడించారు మహారాష్ట్రకు చెందిన వైశాలి విజయ్ సోలంకే (49) ఈనాకరన్ రహదే (21) జయశ్రీ అంకుల్ సోలాంకి(32), విజయ్ భీమ్రావు సోలంకే(39 ), కరణ్ సంతోష్ రాదే(24), వీరిని నిందితులుగా గుర్తించి అదుపులో అదుపులోకి తీసుకున్నామని ఎస్పీ బాలస్వామి తెలిపారు

# కరాటేలో ఖల్సాకు ప్రధమ బహుమతి

టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:

ఆత్మరక్షణకే కాకుండా మానసిక స్థిరత్వానికి దేహ దారుఢ్యానికి అందరూ నేర్చుకోవలసిన కళ కరాటే అని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏ.జీ.ఎం సతీష్ అన్నారు. గురువారం నాడు బండ్లగూడ లో నిర్వహించిన ట్యాక్ వాండో ఛాంపియన్షిప్ 2023–24 పోటీలలో హయత్ నగర్ లోని శ్రీ చైతన్య ఖల్సా బ్రాంచ్ విద్యార్థులకు మొదటి బహుమతి వరించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.జేబీఎల్ ట్యాక్ వాండో అకాడమీ వారు స్టేట్ లెవెల్ ఇంటర్ స్కూల్స్ పోటీలను నిర్వహించారు. ఇందులో హైదరాబాదులోని వివిధ సి.బి.ఎస్.ఇ స్కూల్స్ పాల్గొనగా హయత్ నగర్ లోని ఖల్సా సి.బి.ఎస్.ఇ నుండి 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల అనంతరం ఫలితాలను ప్రకటించగా శ్రీ చైతన్య హయత్ నగర్ లోని ఖల్సా బ్రాంచ్ కు మొదటి బహుమతితో పాటు 11 గోల్డ్ మెడల్స్, 11 సిల్వర్ మెడల్స్,9 బ్రాంజ్





మెడల్స్ వచ్చినట్లు ఆయన తెలియజేశారు.కరాటే విద్య అనేది అత్యవసర సమయంలో ఆత్మ రక్షణకు ఉపయోగపడడమే కాకుండా శరీరంలోని నాడీ కేంద్రాలన్నింటినీ శక్తివంతం చేస్తుందన్నారు. మానసిక శక్తి ఎదుగుదలకు తద్వార వికాసానికి తోడ్పడుతుందన్నారు.విద్యార్థులను అభినం దించే ఈ





కార్యక్రమంలో ఆర్.ఐ వెంకటరెడ్డి,కో ఆర్డినేటర్స్ రవి, జితేందర్, శ్రీ చైతన్య పాఠశాల ఖాల్సా బ్రాంచ్ ప్రిన్సిపల్ కిరణ్మయి,వైస్ ప్రిన్సిపల్ శ్వేత, ఏ.వో. శేఖర్, డీన్.మోహన్,ఇన్చార్జి ఉమాకాంత్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్షయ రహిత నిజామాబాద్ జిల్లాగా తీర్చిదిద్దడమే మన లక్ష్యం

**అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ వైద్య విభాగం



నిజామాబాద్ జిల్లాను క్షయరహిత జిల్లాగా తీర్చిదిద్దరమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా క్షయ నియంత్రణ విభాగం ద్వారా జిల్లాలో ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవ కార్యక్రమాలను స్థానిక నిజామాబాద్ పట్టణంలోని న్యూ అంబేద్కర్ భవన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ టిబి సిబ్బంది చేసిన సేవలకు గాను నిజామాబాద్ జిల్లాకు జాతీయ స్థాయిలో అవార్డులు సాధించామని, ఇంకా భవిష్యత్తులో నిజామాబాద్ జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చాలని, దానికోసం వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులంతా నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. డిఎంహెచ్ఓ సుదర్శనం మాట్లాడుతూ జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా నిరంతరం పనిచేయడం జరుగుతున్నదని, ఈ సందర్భంగా భవిష్యత్తులో జిల్లాలో 100% నూతన కేసులు నమోదు కాకుండా క్షయ రహిత జిల్లాగా నిజామాబాద్ జిల్లా ను మారుస్తామని తెలిపారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ మాట్లాడుతూ టీబీ వ్యాధి లక్షణాలు, వ్యాధి వ్యాప్తి, చికిత్స, నియంత్రణ చర్యల గురించి తెలిపారు. జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డివిజన్ల నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ ల వారిగా వైద్యాధికారులు, టీబి నోడల్ పర్సన్, ఆశాలను అతిధుల చేతుల మీదుగా మేమెంటో, ప్రశంసాపత్రంతో సత్కరించారు. గత మూడు సంవత్సరాల నుంచి 2021లో కాంస్య పథకం, 2022లో వెండి పతకం, 2023లో బంగారు పతకం నిజామాబాద్ జిల్లాకు జాతీయస్థాయిలో రావడం ద్వారా హ్యాట్రిక్ సాధించడంతో ఆర్ఎన్టిసిపి విభాగం సిబ్బంది, ముఖ్యంగా జిల్లా టిబి కోఆర్డినేటర్, డీపీపీఎం, ఎస్ టి ఎస్, ఎస్ టి ఎల్ ఎస్, ఫార్మసిస్టులు, రేడియో గ్రాఫర్, ల్యాబ్ టెక్నీషియన్లు, సిబ్బందిని అందరిని కూడా ప్రశంసా పత్రాలతో సత్కరించారు. అదేవిధంగా జిల్లాలో గతంలో టీబీ వ్యాధికి గురై టీబీ చికిత్సను విజయవంతంగా పూర్తి చేసి టిబి రహిత వ్యక్తిగా మారిన టీబి చాంపియన్స్ గా మారిన వారిని సైతం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ విద్య, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దామోదర్, జనరల్ సెక్రటరీ డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ డి. ఎల్. ఎన్. స్వామి, పి ఓ డి టి డాక్టర్ నాగరాజ్, డి ఐ ఓ డాక్టర్ అశోక్, ప్రైవేటు పల్మనాలజిస్టు డాక్టర్ రాజేశ్వర్, ఉదయ్ కృష్ణ, ఆశా కార్యకర్తలు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 29-03-2024



## ఉచిత టీకాలలో పాల్గొన్న ఎంపిడిఓ

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల బొంకన్పల్లి గ్రామంలో పశువైద్య,పశువర్ధకాశాఖ ఆధ్వర్యములో పశువైద్య డాక్టర్ కిరణ్ దేశ్ పాండే,మరియు డాక్టర్ ఉమామసాహెర్ వాస్,లు పశువులకు గాలికుంటూ నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ శ్రీమతి క్రాంతి ముఖ్య అథితులుగా హాజరయ్యారు. ఈ సందర్భముగా పాడిరైతులకు పశువులలో సోకే గాలికుంటూ వ్యాధిగురించి, దానివలన కలిగే నష్టాలాగురించి వివరించారు. ప్రతి పాడిరైతులు, ప్రభుత్వం ఉచినంగా అందిస్తున్న ,గాలికుంటునివాణ టీకాలు, మూగజేవాలకు వేయించాలని తెలియపరిచారు.ఈ కార్యక్రమములో వీరితో పాటు వైద్య సిబ్బంది వినిత వి ఎల్ఓ,గంగజమున జెవిఓ,హమ్మద్ పాషా వి ఎ ,సుదీర్ గోపాలామిత్ర, జైల్ సింగ్,శ్రీను, గంగాధర్,పుష్ప లక్ష్మి పాడిరైతులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు తమ అమూల్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని బోధన్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం బోధన్ పట్టణంలో 5కె రన్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి ప్రారంభమైన 5కె రన్ అంబేద్కర్ చౌరస్తా, కొత్త బస్టాండ్ మీదుగా తిరిగి అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా బోధన్ ఆర్డిఓ అంబాదాస్ రాజేశ్వర్, ఏసిపి శ్రీనివాస్ లు మాట్లాడారు. మంచి సమాజ నిర్మాణం కోసం రాజ్యాంగం ఓటు హక్కు అనే ఆయుధాన్ని ప్రజలకు అందించిందని గుర్తు చేశారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, తహసిల్దార్ గంగాధర్, పట్టణ, రూరల్ సిఐలు వీరయ్య నరేష్ కుమార్, అధికారులు, డ్వాక్రా మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భార్యను హత్య చేసిన భర్తకు జీవిత ఖైదు శిక్ష..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

భార్యను గొంతు కోసి హత్య చేసిన భర్తకు జీవిత ఖైదు శిక్ష విధిస్తూ బోధన్ ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.రవికుమార్ గురువారం తీర్పు వెల్లడించారు. రెంజల్ మండలం నీలా గ్రామానికి చెందిన చికెన్ వ్యాపారి పిల్లోల్ల దేవోజీ కి మెదక్ జిల్లా నల్లవాగు గ్రామానికి చెందిన మనూబాయితో వివాహమైంది. కొన్నాళ్లు బాగానే ఉన్న మనస్పర్ధలతో గొడవలయ్యాయి. మొదటి కాన్పు కోసం పుట్టింటికి వెళ్లిన మనూభాయి అక్కడే భర్తపై కేసు నమోదు చేసింది. కేసు నడుస్తుండగా దేవోజీ విజయను రెండో వివాహం చేసుకున్నాడు. కేసు నడుస్తుండగా మనూబాయి, దేవోజీ మళ్లీ కలిసి వున్నారు. ఆమె తిరిగి భర్త దగ్గరకు వచ్చింది. అంతా కలిసి జీవిస్తున్న సమయంలో మళ్లీ గర్భం దాల్చిన ఆమె రెండో కొడుకు ను తల్లయింది. ఈ క్రమంలో మళ్లీ భార్యాభర్తల మధ్య



గొడవలు మొదలవడంతో మరోసారి పుట్టింటికి వెళ్లిపోయిన మనూబాయి భర్తపై కేసు మళ్ళీ నమోదు చేసింది. మధ్యవర్తుల ద్వారా మళ్లీ రాజీపడి భర్త దగ్గరకు రావడం జరిగింది. ఈ విషయంలో కోపం పెంచుకున్న భర్త దేవోజీ ఇంట్లో నిద్రిస్తున్న భార్యను చికెన్ కొట్టే కత్తితో 2021 మే 3న గొంతు కోసి హత్య చేయడం జరిగింది. అనంతరం పోలీసుల ఎదుట లొంగిపోయి నేరం అంగీకరించడంతో అప్పటి సీఐ రవీందర్ నాయక్, ఎస్సై మురళి లు హత్య నేరం కింద కేసు నమోదు చేసి సరైన సాక్ష్యాధారాలను సేకరించి కోర్టుకు సమర్పించారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్యాంరావు వాదనలు వినిపించారు. ఈ మేరకు సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడికి జీవిత ఖైదు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో రెండు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పులో వెల్లడించిన్నట్లు లైజనింగ్ అధికారి శంకర్ వివరాలు తెలిపారు. కోర్టు పోలీసు సిబ్బంది రాములు మనోహర్, సీఐ కోల నరేష్, సబ్ ఇన్స్పెక్టర్ సాయన్న కేసు చేదనలో ఉన్నారు.

# బోధన్ బార్ అసోసియేషన్ ఎన్నికలు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పోశెట్టి, ప్రధాన కార్యదర్శిగా కోటేశ్వర్ రావు లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి హన్మంత్ రావు, సహా ఎన్నికల అధికారి రవీందర్ లు ప్రకటిం చారు. గురువారం బోధన్ పట్టణంలో గల కోర్టు సముదాయ భవనంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో బోధన్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శుల పదవులకు ఎన్నికలు కొనసాగాయి. గురువారం ఉదయం 10 గంటలకు ఎన్నికల ప్రధాన అధికారి న్యాయవాది సిహెచ్ హనుమంతరావు సమక్షంలో పోలింగ్ కొనసాగింది. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పదవులకు ఇద్దరు చొప్పున పోటీలో ఉండటంతో ఎన్నిక అనివార్యమయ్యింది. అధ్యక్ష పదవి కోసం వెంకటేశ్వరరావు దేశాయ్, ఈ.పోశెట్టి లు, ప్రధాన కార్యదర్శి పదవి కోసం ఎస్ఎస్ఆర్. కోటేశ్వరరావు, ఎన్.ఈశ్వర్ లు నామినేషన్ వేయడంతో ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి, గ్రంథాలయ సెక్రటరీ పోస్టులకు ఒక్కొక్క నామినేషన్ రావడంతో ఆ పదవులకు, అదేవిధంగా ఏడుగురు సభ్యులను కార్యనిర్వహణ కమిటీ సభ్యులుగా ఇది వరకే ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బోధన్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా గెలుపొందిన పోశెట్టి, కోటేశ్వర్ రావు లకు బోధన్ న్యాయవాదులు పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్మూర్ జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హై స్కూల్లో అంబేద్కర్ సేవా దివస్

### వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల విజేతలకు బహుమతులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో ఆర్మూర్ మండలం లోని జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ సేవా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి భట్టు బద్రీనాథ్ విద్యార్థినిలకు భారత రాజ్యాంగము విశిష్టతను, అంబేద్కర్ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఇందులో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు జెస్సి సింధూర, జిల్లా ఉపాధ్యక్షుడు నల్ల కిషన్ రెడ్డి, మహిళా కో-కన్వీనర్ రుద్ర రజిత, ఆర్మూర్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.




## సట్టు చంద్రమ్మకి నివాళులర్పించిన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని బొప్పారం గ్రామానికి చెందిన చింతకాని మండల బీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు తల్లి సట్టు చంద్రమ్మ అకాల మరణంతో మరణించారు.వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు.కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, మండల మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, చింతకాని మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కూరపాటి తీరీష, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, చింతకాని మండల హెడ్ కోటర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్కే అబ్దుల్ మజీద్, బొప్పారం గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ అలీమ్, షేక్ ఆదం సాహెబ్, చిర్ర. సుబ్బయ్య ,తదితరలు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ మండలంలోని అందాపూర్ గ్రామంలో ఘనంగా కురుమ సంఘం ఆధ్వర్యంలో గురువారం బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన వేద పురోహితులచే శాస్త్రోత్తంగా నిర్వహించారు. ఆలయ శిఖర ప్రతిష్టాపన, దేవి, దేవతల విగ్రహాల ప్రతిష్టాపనలు, యజ్ఞ యాగాదులు, పూర్ణాహుతి అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని దంపతులచే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిర్ప సుదర్శన్, కురుమ సంఘం పెద్దలు రాజు, ఈశ్వర్, లక్ష్మణ్, రాము, హన్మండ్లు, సాయిలు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎడపల్లి ఐకెపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాను ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రంలోని ఐకేపీ ఆవరణలో రబీ 2024 సీజన్ కు సంబంధించి వరిధాన్యం కొనుగోలు కేంద్రంను గురువారం అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా అడిషనల్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్,సూచనల మేరకు 17కంటే తక్కువ తేమశాతం ఉండేవిధంగా తూర్పారపెట్టి నాణ్యమైన వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులను కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన ఏ-గ్రేడ్ ధాన్యానికి 2203 రూపాయలు అలాగే బి-గ్రేడ్ ధాన్యానికి 2183 రూపాయలు మద్దతు ధర పొందాలని అన్నారు. రెవెన్యూ ,సివిల్ సప్లై అధికారుల సహకారంతో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని విజయవంతం చెయ్యాలని వారు అన్నారు. చివరి గింజ వరకు ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తామని, దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఓ చంద్ర ప్రకాష్,డిఏం సివిల్ సప్లయ్ జగదీశ్ వార్,డిఆర్డిఓ పిడి సాయగౌడ్, డిపిఎం మార్కెటింగ్ సాయిలు, ఎపిఎం సాయిలు, సెంటర్ ఇంచార్జి భాస్కర్, మండల మహిళ సమైక్య అధ్యక్షురాలు శ్రీదేవి, కార్యదర్శి జ్యోతి, రాము, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాపురంలో మండల కాంగ్రెస్



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో సూర్నాకంటి నాగేశ్వరావు - అరుణ దంపతుల కుమార్తె శాంభవి ఓణిలా ఫంక్షన్ కు హాజరు అయిన చింతకాని మండలంకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్, తిరుమలాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి వీరయ్య, చింతల రామారావు, బండి సైదులు, గోదా రామారావు,బండి లక్ష్మిపతి, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హాజరు అయినారు.

## శివసేనలో చేరిన నటుడు గోవింద

ప్రముఖ బాలీవుడ్ నటుడు గోవింద గురువారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే సమక్షంలో శివసేనలో చేరారు. 2004లో ముంబై నార్త్ లోక్సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన గోవింద బిజెపి అగ్రనేత రాం నాయక్పై విజయం సాధించారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ తరఫున ప్రచారం చేసిన గోవింద్ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. గత పక్షం రోజులలో పలుమార్లు షిండేను కలుసుకున్న 60 ఏళ్ల గోవింద చివరకు శివసేనలో చేరారు. తనకు ఏ బాధ్యతలు అప్పగించినా చిత్తశుద్ధితో పనిచేస్తానని గోవింద తెలిపారు. 14వ లోక్సభలో సభ్యుడినైన తాను 14 ఏళ్ల తర్వాత మళ్లీ రాజకీయాలలోకి వస్తున్నానని గోవింద తెలిపారు. లోక్సభ ఎన్నికలలో పోటీ చేస్తారా అన్న విలేకరుల ప్రశ్నకు ఆయన సూటిగా సమాధానమివ్వలేదు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం, అభివృద్ధి రాజకీయాల పట్ల స్ఫూర్తి పొంది గోవింద తమ పార్టీలో చేరారని ఏక్నాథ్ షిండే తెలిపారు. ఎటువంటి షరతులు లేకుండా ఆయన శివసేనలో చేరారని షిండే చెప్పారు. 150కి పైగా హిందీ చిత్రాలలో నటించిన గోవింద ఆహుజ గత కొన్నేళ్లుగా చిత్ర సీమకు సైతం దూరంగా ఉంటున్నారు.

## బైకు డీకొని మహిళా మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్ ఢీకొన్న సంఘటనలో రోడ్డు దాటుతున్న ఆశవర్కర్ అబ్బమ్మ (40) మృతిచెందిది.వివరాలకు వెళ్తే....ఎడపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ అనే యువకుడు అతివేగంగా బైక్ తో డికోట్టడంతో అబ్బమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గాయపడ్డ ఆమెను అంబులెన్సులో ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచేందిది.ఆమె తండ్రి అల్కె అబ్బులు పిర్యాదు మేరకు ఎడపల్లి ఎస్ఐ వంశీ కృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్టు తెలిపారు.

# కెసిఆర్ ప్రకటించిన పంట నష్ట పరిహారానికి దిక్కేలేదు

**ఐదేళ్లు చైర్మన్ గా ఉండి కూడా చేసింది శూన్యం,**

**జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్రాజు సాగర్ నీటి నిలువలు తెలియకుండా మాట్లాడుతున్నారు**

**మీరు రైతుల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది**

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి పంటలు ఎండిపోయి రైతులు పీకల్లోతు అప్పుల్లో కూరుకుంటే ఐదేళ్లుగా జిల్లా పరిషత్ చైర్మన్ పదవిలో ఉండి ఏనాడు మండల కేంద్రంలో పంట నష్టపోయిన రైతులను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పరిశీలన చేయలేదని కానీ నేడు ఆయన ఎండిపోతున్న పంటలు పరిశీలించడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు.గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పై తీవ్రంగా మండిపడ్డారు. సాక్షాత్తు ఒకప్పటి మాజీ సీఎం ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ బోనకల్ మండలంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించి వెళ్లి ఎకరాకు 10000 నష్టపరిహారం అందిస్తానని రైతులను బీఆర్ఎస్ మోసం చేసింది నిజం కాదా అన ప్రశ్నించారు. మీరు అన్నట్లుగా మండలంలో మొక్క జొన్న నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేలు అందించినట్లు మీరు నిరూపిస్తామంటే బహిరంగంగా దాన్ని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని సవాలు విసిరారు.వర్షాలు లేక సాగర్ నీటి సామర్థ్యం తగ్గిపోయిన విషయం రాష్ట్రవ్యాప్తంగా తెలిసిందే,కానీ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క పనితీరు చూసి వారికి పుట్టగతులు ఉండవని తెలిసే అనవసర మాటలు మాట్లాడుతున్నారన్నారు. వ్యవసాయశాఖ అధికారులు రైతులకు మినుము,పెసర లాంటి పంటలు వేసుకోవాలని సూచించిన కొంతమంది రైతులు వారికి ఉన్న బావులు బోర్లతో మొక్కజొన్నను సాగు చేసుకున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలు చేస్తామన్నట్లుగానే, మొదటి 100 రోజుల్లోనే ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయలు, మహిళలకు మహాలక్ష్మి ద్వారా ఉచిత బస్సు సౌకర్యం, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూపాయలకే గ్యాస్ సిలెండర్,ఇందిరమ్మఇండ్లు,రైతు భరోసా లాంటి వాటిని ఇప్పటికే ప్రజలకు అందజేశామని అన్నారు. ఎర్రుపాలెం,మధిర మండలాలకు సాగర్ నీటి కొరత లేకుండా మల్లు భట్టి విక్రమార్క కృషితోనే రెండవ జోన్ లోకి ఆ రెండు మండలాలను తీసుకురావడం జరిగింది అన్నారు.అందుకు గాను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క 800 కోట్ల రూపాయల నిధులు కేటాయించిన విషయం గుర్తు చేశారు.అప్పుడు ఇప్పుడు రైతును రాజు చేసేది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వమేనని కీర్తించారు. మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మండలం ప్రగతి బాటలో నడిపేందుకు పక్క ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.పార్లమెంట్ ఎలక్షన్ అనంతరం రాష్ట్రంలో బీఆర్ఎస్ నామరూపాలు లేకుండా పోతుందని అన్నారు. ఆల్రెడీ రాష్ట్రంలో బీఆర్ఎస్ ను ప్రజలు తరిమికొట్టారని పేరు మార్చుకొన్న బీఆర్ఎస్ కు కూడా అదే గతి పడుతుందని అన్నారు.ఎలక్షన్ కోడ్ అనంతరం ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# ఎడపల్లిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ అంబుదాస్ రాజేశ్వర్..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ రోజు కావాల్సిన మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని బోధన్ ఆర్డీఓ అంబుదాస్ రాజేశ్వర్ తెలిపారు.గురువారం ఎడపల్లి మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి కేంద్రాలలో పోలింగ్ రోజు కావాల్సిన మౌలిక వసతులపై ఎమ్మార్వోను బూత్ లెవెల్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆర్డీఓ అంబుదాసు రాజేశ్వర్ మాట్లాడుతూ మే13న తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలు ఉన్నందున బోధన్ నియోజకవర్గంలోని ఐదు మండలాలలో కలిపి 246పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వాటిలో ఎడపల్లిలోని 9పోలింగ్ కేంద్రాలను సందర్శించడం జరిగిందని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ రోజు కావాల్సిన అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేస్తామని ఈసందర్భంగా తెలియజేశారు. ఎన్నికల షెడ్యూలు ప్రకటించడం వలన ( ఎంసిసి ) మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలలో ఉంటుందని ప్రజలు రాజకీయ పార్టీలు ప్రజాప్రతినిధులు సహకరించి ఎంసిసి నియమని బంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్ ధన్వాల్, బిఎల్ఓలు కంజర్ సుచరిత,తులసి,గంగమని, శారద,సావిత్రి, తదితరులు ఉన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండలంలోని కాచాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి ఎల్లయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలని ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి ఈశ్వర్ పాల్గొన్నారు

# బిక్కనూరులో వాహనాల తనిఖీలు

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్



మండల పరిధిలోని బిటిఎస్ చౌరస్తా వద్ద ఎస్సై సాయికుమార్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ఎస్సై సాయికుమార్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి వాహనాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు. అక్రమ మద్యం, నగదు తరలించవద్దన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

# పదిసార్లు రక్తదానం చేసిన కాచాపూర్ యువకుడు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్




మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన ఓ యువకుడు పదిసార్లు రక్తదానం చేశారు. గ్రామానికి చెందిన శ్రావణ్ కుమార్ కామారెడ్డి లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో జరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ఆయనను రక్తదాత నిర్వహకులు బాలు ఆధ్వర్యంలో అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. రక్తంతో బాధపడేవాకి ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన తెలిపారు.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బాబోయ్.. బంగారం ధర..మళ్లీ పెరిగింది. నిన్న పెరిగిన బంగారం ధరలు ఇవాళ కూడా పెరిగాయి. ఈ ప్రపంచంలోనే అత్యంత విలువైనది బంగారం. బంగారానికి ఉన్న డిమాండ్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఇది ఇలా ఉండగా, హైదరాబాద్ నగరంలో బంగారం, వెండి ధరల వివరాల్లోకి వెళితే%శా% హైదరాబాద్ మార్కెట్ లో ఇవాళ 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 10 పెరిగి రూ. 67, 470 గా నమోదు కాగా అదే సమయంలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 10 పెరిగి రూ. 61, 860 గా పలుకుతుంది. ఇక వెండి ధరలు కూడా పెరుగుదల నమోదు అయ్యాయి. దీంతో కేజీ వెండి రూ. 100 పెరిగి రూ. 77, 600 గా నమోదు అయింది. అయితే.. మరో ఏడాదిలోపు.. దేశ వ్యాప్తంగా తులం బంగారం ధర 70 వేలు చేరే ఛాన్స్ ఉన్నట్లు కథనాలు వస్తున్నాయి.

# టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కమిటీ కౌన్సిల్ సభ్యుడిగా కాశయ్య గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల సోమయ్య ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా టి డబ్ల్యూ జె ఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డోర్నకల్ నియోజకవర్గ చిన్న గూడూర్ మండలం పగిడిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ భూపతి కాశయ్య గౌడ్ ను టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కమిటీ కౌన్సిల్ సభ్యులుగా నియమించినట్లు ఆయన తెలిపారు. తన నియమాకానికి సహకరించిన అందరికీ కాశయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, టి డబ్ల్యూ జె ఎఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# మాదక ద్రవ్యాల వినియోగించవద్దు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్




ఇన్స్ ఫైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ . యస్. ఆర్. డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బిక్కనూర్ మండల మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. మానవ అక్రమ రవాణా, సామాజిక మాధ్యమాల వల్ల ఎదురవుతున్న సమస్యలు, మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు, బాల్య వివాహాల అంశాలపై సమావేశంలో సమస్త కార్యదర్శి అమృత, రాజేందర్, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల ఐకెపి ఏపిఎం శ్రీనివాస్, మండల సమైక్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్లను పరిశీలించిన బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలంలో గల పోలింగ్ బూతులు 36, 37, 38 ,39, 40, 41, 42, 43 ,తో పాటు ఎత్తొండ క్యాంప్ పరిధిలోని 32, 33, పోలింగ్ బూతులను గురువారం స్థానిక తాసిల్దార్, ఎంపీడీవో తో పాటు సంబంధిత అధికారులతో కలిసి పోలింగ్ బూత్ల స్థితిగతులను పరిశీలించిన బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్ లో ఓట్లు వేయడానికి వచ్చిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరము అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన వెంట స్థానిక తహసీల్దార్, ఎంపీడీవో తో పాటు సంబంధిత అధికారులు ,తదితరులు, ఉన్నారు.

# చెరువులో పడి వ్యక్తి మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ప్రమాదవ శాత్తు చెరువులో పడి ఓవ్యక్తి మృతి చెందిన ఘటన ఎడపల్లి మండలంలోని ధర్మారం గ్రామంలో గురు వారం చోటుచేసుకొంది.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ధర్మారం గ్రామానికి చెందిన 42 సంవత్సరాల బుమయ్య అనే వ్యక్తి గ్రామ చెరువులోకి వెళ్ళగా ప్రమాదవశాత్తు కాలు జారీ చెరువులో పడి మృతి చెందాడని అన్నారు.మృతుని భార్య చందూరు లలిత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీ కృష్ణ తెలిపారు.

# డిజిటల్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ గా నీరుడి బాల్రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

డిజిటల్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర కార్యాలయం లో ఉమ్మడి నిజామాబాదు, కామారెడ్డి జిల్లా కన్వీనర్ గా నిరుడి బాలరాజ్ ని నియమించిన డిఎండబ్ల్యూజే ఏ ఉభయ రాష్ట్రాల అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. బాలరాజు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఉమ్మడి జిల్లా కన్వీనర్ గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్కి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో యూనియన్ బలోపేతనికి తనవంతు కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెదే ల్లి శేఖర్, రాష్ట్ర ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, డిఎండబ్ల్యూజేఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ వెంకటస్వామి, జుక్కల్ ఇంచార్జి జ్ఞానేశ్వర్, తదిరితులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (29-03-24)fF_times of varha main (13-2).qxd 3/29/2024 7:27 AM Page 6



# ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి హుండీ లెక్కింపు





టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

హనుమకొండ జిల్లా ఐనవోలు శ్రీ మల్లిఖార్జున స్వామి వారి హుండీ లెక్కింపును గురువారం నిర్వహించామని ఆలయ కార్యనిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారి హుండీ ఆదాయ వివరాలు తెలుపుతూ... స్వామి వారి ఆదాయం ఫిబ్రవరి(23.02.2024) నుండి మార్చి (28.03.2024)(34రోజులకు) వరకు రూ.27,74,129/- హుండీ ద్వారా, వివిధ టికెట్స్ ద్వారా రూ.93,47,267/- ఆదాయం వచ్చినదని, మొత్తంగా రూ. 1,21,21,396/-(టికెట్స్, హుండీ కలిపి) మిశ్రమ వెండి, బంగారం తిరిగి హుండీలోనే వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ, వరంగల్ డివిజనల్ పరిశీల కులు జి.సంజీవ రెడ్డి, ఐనవోలు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ యం.మల్లయ్య, ఐనవోలు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రఘునరెడ్డి, కానిస్టేబుల్ వి.రాజు, శ్రీలక్ష్మీ వేంకటేశ్వర సేవ సమితి సభ్యులు(మహబూబాబాద్), ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 99.86 శాతం పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)..



ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో వినియోగించుకున్నారు. ముందుగానే పోలింగ్ సమాచారం తెలుసుకున్న పోలీసులు ముఖ్యమంత్రి రాకతో బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ నియోజకవర్గంలో 56 మంది స్థానిక సంస్థల ఓటర్లు ఉండగా.. వారిలో 40 మంది ఎంపీటీసీలు, 12 మంది కౌన్సిలర్లు, స్థానిక సంస్థల ఎక్స్ అఫీషియో సభ్యులైన కొడంగల్ ఎమ్మెల్యే, సీఎం రేవంత్‌రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా గెలుస్తామన్న దీమాను సీఎం వ్యక్తం చేశారు. వంద శాతం ఓటింగ్ నమోదైనట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. ఇక, ఎన్నికల బరిలో ముగ్గురు అభ్యర్థులు ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా మన్నె జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థిగా నవీన్ కుమార్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా సుదర్శన్ గౌడ్ పోటీలో ఉన్నారు. బ్యాలెట్ పత్రాల ద్వారా జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏప్రిల్ రెండో తేదీన నిర్వహించి అదే రోజు ఫలితాన్ని వెల్లడిస్తారు. కాగా, ఈ ఎన్నికల్లో ఎవరికి వారే తమ గెలుపుపై దీమా వ్యక్తం చేశారు. 1439 ఓట్లలో 1000 మందికి పైగా బీఆర్ఎస్‌కు చెందిన వారు ఉన్నారు. అయితే 2023 డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. తక్కువ స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నప్పటికీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి నిలబెట్టి కాంగ్రెస్ పార్టీ ఆశలు పెంచుకుంది. పోలింగ్ ప్రక్రియను ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుధీర్ బాబు, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఎస్పీ ఎన్.కోటిరెడ్డి పర్యవేక్షించారు.

## కొడంగల్‌ను కోకాపేట చేస్తా

(మొదటి పేజీ తరువాయి)..



భారీ ఎత్తున ఉద్యోగ, ఉపాధి కల్పన అవకాశాలు పెరుగుతాయన్నారు. కంపెనీల ఏర్పాటు జరిగితే నియోజకవర్గంలో భూముల విలువ ఒక్కసారిగా అమాంతం పెరిగిపోతుందన్నారు. భూములు ఇవ్వకపోతే అభివృద్ధిని అడ్డుకున్నట్లే అన్న ముఖ్యమంత్రి భూ సేకరణలో పట్టా భూములకు,అసైన్డ్ భూములకు ఒకే రకమైన నష్ట పరిహారం చెల్లించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. భూ సేకరణకు సహకరిస్తే నియోజకవర్గ అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. నియోజకవర్గానికి మేలు చేకూరేలా ఈ ప్రాంతంలో అభివృద్ధి పరుగులు తీయాలన్నదే తన ఆకాంక్ష అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రానున్న లోకసభ ఎన్నికలలో నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 50 వేల భారీ మెజారిటీ రావాలని అందుకు తగిన ప్రణాళికతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎన్నికలలో పని చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అందుకుగాను ప్రతి మండలానికి 5 గురు సభ్యులతో ఒక కమిటీని నియమించనున్నట్లు ముఖ్యమంత్రి తెలి పారు. నియోజకవర్గ, బూత్ స్థాయిలలో కార్యకర్తలు కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకుంటూ పార్లమెంటు అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలన్నారు. ఈ నెల 6న తుక్కుగూడలో జరిగే బహిరంగ సభకు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరై సభను విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ గురునాథ్‌రెడ్డి, ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్ నాయకులు శ్రీరాంరెడ్డి, నందారం ప్రశాంత్, యూసుఫ్, వెంకట్‌రావ్, వెంకట్‌రెడ్డి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## పోటీ నుంచి తప్పుకుంటున్నా

(మొదటి పేజీ తరువాయి)..


తీసుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. దీనిపై స్పష్టత కోసం శ్రీహరి, కావ్యలను ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించగా వారు స్పందించలేదు. కావ్య ఎపిసోడ్‌లో ప్రభుత్వ సలహాదారు, కడియం శ్రీహరికి చిరకాల మిత్రుడు వేం నరేందర్‌రెడ్డి చక్రం తిప్పారన్న ప్రచారం కూడా జరుగుతోంది.

## కేజ్రీవాల్‌కు భారీ ఊరట

ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో అరెస్టు అయిన కేజ్రీవాల్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని(పిల్)ను ఢిల్లీ హైకోర్టు గురువారం కొట్టివేసింది. ఈ విషయంలో న్యాయపరమైన జోక్యానికి ఆస్కారం లేదని తాము భావిస్తున్నట్లు తాత్కాలిక చీఫ్ జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరాతో కూడిన డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. పిల్‌లో కోరినట్లు తాము ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేమని ధర్మాసనం తెలిపింది. ఈ పిల్‌లోని న్యాయాన్యాయాల గురించి తాము వ్యాఖ్యానించదలచలేదని పేర్కొంటూ సుర్జీత్ సింగ్ యాదవ్ దాఖలు చేసిన పిల్‌ను కొట్టివేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా కొనసాగడానికి అనర్హులు అని తెలియచేసే నిబంధనలు ఏవైనా చూపవలసిందిగా పిటిషనర్‌ని ధర్మాసనం కోరింది. రాజ్యాంగపరమైన వైఫల్యం ఏదైనా జరిగితే రాష్ట్రపతి లేదా గవర్నర్ చర్యలు తీసుకుంటారని, కొంత సమయం పట్టవచ్చు కాని వారే దీనిపై నిర్ణయం తీసుకోగలరని తాము భావిస్తున్నామని ధర్మాసనం తెలిపింది. ఈరోజు ఈ పరిస్థితిని ఊహించలేదని, దీనికి న్యాయపరమైన ఆంక్షలేవీ లేవని జస్టిస్ మన్మోహన్ అన్నారు. ఈ రాజకీయాలలో తాము తలదూర్చబోమని, దీనిపై రాజకీయ పార్టీలే స్పందిస్తాయని, వారు ప్రజల వద్దకు వెళతారని, తాము ఆ పని చేయలేమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాజ్యాంగంలోని 163, 164 అధికరణను పిటిషనర్ ఉటంకిస్తూ ప్రస్తుతం జైలులో ఉన్న కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా తన విధులు, బాధ్యతలను నిర్వర్తించడానికి అనర్హులని తెలిపారు. ఆర్థిక కుంభకోణంలో చిక్కుకున్న ముఖ్యమంత్రి జైలులో ఉండి పదవిలో కొనసాగడానికి అనుమతించరాదని పిటిషనర్ కోరారు. ఇది న్యాయ ప్రక్రియకు విఘాతం కలిగించడమేగాక రాష్ట్ర రాజ్యాంగ యంత్రాంగ ప్రతిష్టకు భంగకరమని ఆయన వాదించారు. హైకోర్టు మాత్రం ఏకీభవించలేదు. ఈ అంశాన్ని ప్రభుత్వం, రాష్ట్రపతి పరిశీలించాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఈ విషయంలో న్యాయరమైన జోక్యానికి ఆస్కారం ఎక్కడుందని ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఈ అంశాన్ని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ పరిశీలిస్తున్నట్లు ఈ రోజు పత్రికలలో చూశామని, ఇది రాష్ట్రపతి పరిశీలనకు తప్పకుండా వెళుతుందని ధర్మాసనం తెలిపింది. ఈ విషయంలో రాష్ట్రపతికి, లెఫ్టినెంట్ గవర్నర్‌కు తాము ఎందుకు మార్గదర్శకాలు జారీచేయాలని ధర్మాసనం ప్రశ్నించింది. అవసరమైతే ప్రభుత్వం రాష్ట్రపతి పాలన విధిస్తుందని, వారికి సలహాలు ఇవ్వాల్సిన బాధ్యత తమకు లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. మనీ లాండరింగ్ కేసులో మార్చి 21న అరెస్టు అయిన కేజ్రీవాల్ జైలు నుంచి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని పిటిషనర్ వాదించారు.

## బిగిస్తున్న ఉచ్చు..

(మొదటి పేజీ తరువాయి)..



ఆచూకీ కోసం పంజాగుట్ట పోలీసులు లుకౌట్ నోటీసులను జారీ చేసిన నేపథ్యంలో బుధవారం రాత్రి నాటకీయంగా అమెరికా నుంచి తన నివాసానికి చేరుకున్నారు. ఈ విషయమై సమాచారం అందుకున్న స్పెషల్ టీమ్ పోలీసులు రాత్రి రాధాకిషన్‌రావు నివాసానికి వెళ్లి విచారణకు హాజరు కావాలని నోటీసులిచ్చారు. అదే సమయంలో మరో అనుమానితుడు ఇన్‌స్పెక్టర్ గట్టుమల్లు నివాసానికి వెళ్లి విచారణకు హాజరు కావాలని నోటీసులిచ్చారు. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు అధికారులు గురువారం ఉదయం బంజారాహిల్స్‌లోని స్పెషల్ టీం కార్యాలయానికి చేరుకున్నారు. దాంతో వారిని విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నట్టు వారికి దర్యాప్తు అధికారులు ప్రకటించినట్టు సమాచారం. అలాగే, ప్రణీత్‌రావు డ్రైవర్‌ను కూడా స్పెషల్ టీం అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నది. ముఖ్యంగా, మాజీ ఐజీ ప్రభాకర్‌రావుతో పాటు రాధాకిషన్‌రావు, గట్టుమల్లులు సైతం ప్రతిపక్ష రాజకీయ ప్రముఖులతో పాటు ప్రముఖ వ్యాపారులకు సంబంధించిన ఫోన్లను ట్యాపింగ్ చేసి బెదిరింపు చర్యలు, డబ్బులు దండుకోవటం వంటి చర్యలకు పాల్పడినట్టు ఆరోపణ లున్నాయి. దీంతో, ఆ దిశగానే స్పెషల్ టీం అధికారులు ఈ ఇద్దరు ఆఫీసర్లను విచారిస్తున్నట్టు సమాచారం. తమ వద్ద అప్పటి వరకు సేకరించిన కొన్ని ఆధారాలను ముందు పెట్టి మరీ ఈ ఇద్దరు అధికారులను స్పెషల్ టీం ఆఫీసర్లు ప్రశ్నించినట్టు తెలుస్తున్నది.ముఖ్యంగా, ప్రణీత్‌రావు ఇచ్చిన అనేక ఆధారాలు.. ఈ ఇద్దరు అధికారుల పాత్ర ఉన్నట్టు కూడా రూఢ అవుతున్నట్టు స్పెషల్ టీమ్ అధికారులు భావిస్తున్నారు. అలాగే, ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధించిన సాంకేతిక పరికరాలను ధ్వంసం చేయటంలోనూ వీరిచ్చిన ఆదేశాలు కూడా పని చేశాయనీ, అదే సమయంలో ప్రణీత్‌రావు డ్రైవర్ కూడా ఈ ఆధారాలను ధ్వంసం చేయటంలో కీలక పాత్ర వహించాడని అధికారులు అనుమానిస్తున్నారు. మొత్తమ్మీద, ప్రభాకర్‌రావును విచారిస్తే మరిన్ని ఆధారాలు ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధించినవి బయటపడతాయని స్పెషల్ టీం భావిస్తున్నది. ఇప్పటికే అరెస్టైన ఇద్దరు అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న, డీఎస్పీ ప్రణీత్‌రావులలో ఇద్దరు అదనపు ఎస్పీలను మాత్రమే విచారించటానికి నాంపల్లి కోర్టు గురువారం అనుమతించింది. వారం పాటు వీరిని కస్టడీకి ఇవ్వాలని పంజాగుట్ట పోలీసులు కోరగా.. కేవలం ఐదు రోజులు మాత్రమే కస్టడీకిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. అయితే, ప్రణీత్‌రావును కస్టడీకివ్వటానికి మాత్రం కోర్టు నిరాకరించింది. వీరిని శుక్రవారం నుంచి ఏప్రిల్ 2 వరకు పంజాగుట్ట స్పెషల్ టీం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించనున్నారు. ఇప్పటికే అదుపులో ఉన్న రాధాకిషన్‌రావు, గట్టుమల్లుతో పాటు ఈ ఇద్దరు అదనపు ఎస్పీలను కూడా కలిపి విచారించే అవకాశమున్నదని తెలుస్తున్నది. మరోవైపు, ఈ కేసులో మొదటి ముద్దాయిగా చేర్చబడిన ప్రభాకర్‌రావును ఏ విధంగా అమెరికా నుంచి ఇక్కడకు తీసుకురావాలనే విషయమై సీనియర్ పోలీసు అధికారులు తర్జన, భర్జన పడుతున్నట్టు తెలుస్తున్నది. అవసరమైతే ఇంటర్‌పోల్ సాయాన్ని కూడా తీసుకోవాలని యోచిస్తున్నట్టు సమాచారం.

## సూపరింటెండెంట్ సేవలు మరువలేనివి

### ఎంపీపీ అప్పారావు, జెడ్పీటీసీ బిక్షపతి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తూ జంగా నరసింహస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, ఎంపిడిఓ వెంకటరమణ, ఎంపీఓ ధనలక్ష్మి ఆధ్వర్యంలో సంతాపసభను నిర్వహించారు. అనంతరం వివిధ గ్రామాల ఎంపీటీసీలు, కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ... నరసింహస్వామి మరణవార్త విని తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యామని, ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన మృదుస్వబావి, అందరితో సన్నిహితంగా ఉండేవారన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ భగవంతుని ఆశిస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఎంపీటీసీలు అన్నమనేని ఉమాదేవి, సోమయ్య, కార్యదర్శి రామారావు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండు గంజాయి పట్టివేత

### ఇద్దరు నిందితులు అరెస్టు..

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

బోధన్ నియోజవర్గం సాలూర మండల కేంద్రం దగ్గర ఆటోలో తరలిస్తున్న రెండు కిలోల 100 గ్రాముల ఎండు గంజాయిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ పవన్ గౌడ్ తెలిపారు. గురువారం సాయంత్రం ఇద్దరు వ్యక్తులు మహారాష్ట్రలోని నాందేడ్ నుండి నిజామాబాద్ కు ఆటోలో గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం అందుకుని ఎన్ఫోర్స్మెంట్ అధికారిణి సోమి రెడ్డి ఆధ్వర్యంలో దాడులు చేసి ఎండు గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. నిందితులు సయ్యద్ దేహాన్, షేక్ అమీర్ లను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు అయన వివరించారు. ఎక్సైజ్ సీఐ స్వప్న, సిబ్బంది ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - దేవరుప్పుల



దేవరుప్పల మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్‌లో కొడకండ్ల మండలం, ఎంసి తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ధరావత్ రాఘవులు కుమార్తె వివాహం జరుగగా ఆ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి.వారితో పాటు దేవరుప్పుల, కొడకండ్ల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు, ధరావత్ సురేష్ నాయక్,నియోజక వర్గ యూత్ ధరావత్ రాజేష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓడపెల్లి రవీందర్,తోటకూరి పాండు కృష్ణ,మచ్చ మల్లేశ్,తదితరులున్నారు.

## మార్చి దాటక ముందే మంటలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మార్చి దాటకముందే ఎండలు మంటలు గక్కుతున్నాయి. గురువారం నాడు ఒక పక్క పెరిగిన ఉష్ణోగ్రతలు.. మరో పక్క వడగాల్పులతో తెలంగాణ విలవిలలాడిపోయింది. ఈ పరిస్థితి ఒ క్క తెలంగాణకే పరిమితం కాలేదు. పొరుగున ఉన్న అం ధ్రప్రదేశ్‌లోని రాయలసీమ జిల్లాలు కూడా సెగలు చిమ్మాయి. అసాధారణ రీతిలో పెరిగిపోయిన ఉష్ణోగ్రతలతో తెలుగు రాష్ట్రాలు ఉడుకెత్తిపోయాయి. ఉక్కపోతతో జనం విలవిలలాడిపోయారు. తెలంగాణలోని హైదరాబాద్, వరంగల్ ,కరీంనగర్ , ఖమ్మం, నిజామాబాద్ , అదిలాబాద్ తదతర పట్టణాల్లో మధ్యాహ్నం ఎండల తీవ్రతతో ప్రధాన రోడ్లు నిర్మాణుష్యంగా కనిపించాయి. రాష్ట్రంలో గత నాలుగు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలలో భారీ మార్పులు చోటు చేసుకుంటూ వస్తున్నాయి. శుక్రవారం నుంచి 5రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఎండల తీవ్రత పెరుగుతున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఉదయం 10 గంటల నుంచే ఎంత తీవ్రత అధికంగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాలతో పాటు హైదరాబాద్‌లో ఎండల మండుతున్నాయి. రోజువారీ ఉష్ణోగ్రతలు సాధారణంగా కంటే 5 డిగ్రీల వరకు పెరిగాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. రికార్డ్ స్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. నిర్మల్ జిల్లా దస్తురాబాద్‌లో గురువారం అత్యధికంగా 43.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు ఇక్కడే నమోదు కావడం గమనార్హం. కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్‌లో 42.5 ,ఆదిలాబాద్ జిల్లా అర్లీ టి లో 42.3 గా నమోదయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్‌లో 42.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దక్షిణాది నుంచి తెలంగాణ వైపునకు వీస్తున్న గాలుల ప్రభావంతో హైదరాబాద్‌లో ఉక్కపోత పెరుగుతోందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా అధికంగా నమోదవుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. శుక్రవార ం నుంచి ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. ఏప్రిల్, మే నెలల్లో ఈ సారి ఎండలు భగ్గుమంటాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుండడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయాల్లో బయటకు రావొద్దని సూచించారు. ముఖ్యమైన పనులుంటే ఉదయం, సాయంత్రం వేళల్లో చూసుకోవాలని చెబుతున్నారు. మధ్యాహ్నం వేళలో బయటకు వస్తే మంచి నీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటివి తాగాలని సూచించారు. డీహైడ్రేషన్ సమస్య తలెత్తకుండా తరుచూ మంచి నీరు తాగాలని కోరారు. అటు ఏపీలోనూ ఎండలు మండిపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో గత వారం రోజులుగా ఎండల తీవ్రత పెరిగింది. ఉష్ణోగ్రతలు కొన్ని ప్రాంతాల్లో 44 డిగ్రీలు కూడా నమోదవుతున్నాయి. రాయలసీమ ప్రాంతంలో ఎండలు దంచికొడుతున్నాయి. అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతున్న పరిస్థితి ఉంది. ఇక విజయవాడ, ఏలూరు, ఒంగోలు, రాజమండ్రి ప్రాంతాల్లో 43-నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066